# నిర్ణయం

మంథా భానుమతి

అరుణకి ఆ రాత్రంతా నిద్దర పట్టలేదు. గంటగంటకీ లేచి గడియారం కేసి చూస్తూనే ఉంది. తెల్లారితే కార్తీక్ అమెరికా ప్రయాణం. ఆర్నెల్లక్రితం కూడా ఇలాగే రాత్రంతా నిద్దరపోకుండా కూర్చుంది. కాకపోతే అప్పుడు కార్తీక్ కూడా నిద్రపోలేదు. అంతేకాదు, అన్నం తినకుండా విసురుగా గదిలోకి వెళ్ళి తలుపేసుకున్నాడు.



మండుతున్న కళ్ళని నులుముకుంది. అరుణ, శేఖర్‌లకి ముగ్గురబ్బాయిలు. శేఖర్ చార్టర్డ్ ఎకౌంటెంట్. ప్రైవేట్ ప్రాక్టీసు. పెద్దవాడు శ్రీనివాస్ డాక్టర్. శ్రీనివాస్ చదువవగానే అమెరికాలో ఉంటున్న మేనత్త కూతురు సుజాతని పెళ్లిచేసుకుని అమెరికా వెళ్ళిపోయాడు. రెండోవాడు సుందర్ ఇంజనీరింగ్ అయాక అన్నగారి ప్రోద్బలంతో తను కూడా వెళ్లిపోయాడు. తనతో పనిచేసే అల్పన అనే బెంగాలీ అమ్మాయిని పెళ్ళిచేసుకున్నాడు.

''పెద్దపిల్లలిద్దరూ దూరంగా ఉంటున్నారు, వీడినైనా మన దగ్గర ఉంచేసుకుందాం'' శేఖర్ ఎప్పుడూ అంటుంటాడు. అందుకే ఇంటర్ అవగానే సి.ఏ లో చేర్పించారు. కార్తీక్‌కి అమ్మ దగ్గర చాలా గారాబం. ఏది కావాలంటే అది ఎప్పుడు పడ్తే అప్పుడు సాధించుకునేవాడు.

చిన్నప్పట్నుంచీ చాలా తెలివిగా అన్నింట్లో ముందుండే వాడు కార్తీక్. సి.ఏ పరీక్షలు కూడా మొదటి ఛాన్స్ లోనే పాసయి పోయాడు. అది చూసి సుందర్ వచ్చినప్పుడు నూరిపోసాడు.

''నువ్వు కూడా వచ్చేయరా. మంచి యూనివర్సిటీ లో యమ్.బి.ఏ చేసావంటే స్కై ఈజ్ ద లిమిట్. ఇక్కడేం ఫ్యూచరుంది'' అన్నమాటలకి కార్తీక్ ఆలోచనలన్నీ మారిపోయాయి.

''నీకు వెతుకుదామన్నా ఎక్కడా దుమ్ము కనిపించదు తెలుసా! పైగా ప్రతీ సిగ్నల్ లైట్ దగ్గరా ఈ బెగ్గర్స్ ఏంట్రా బాబూ! కారుడోర్ తీశావంటే కంపు. హాయిగా వచ్చేయ్'' కళ్ళు పెద్దవి చేసుకుని అన్నచేత మరీమరీ చెప్పించుకుని విన్నాడు అమెరికా విశేషాలు.

అంతే అప్పట్నుంచీ మొదలు పెట్టాడు ఆర్గ్యుమెంట్లు.

''అన్నలిద్దర్నీ ఏం అనకుండా పంపించారు. నా దగ్గరకి వచ్చేసరికి ఎందుకింత నస? మీకు ఎలాగైనా నన్నిక్కడే ఉంచేయాలని. ఐ డోంట్ వాంట్ టు ఫ్లాట్ హియర్. మీ కంపెనీ కోసమని నా కెరీర్ పాడుచేసుకోవాలా'' కార్తీక్‌కి దూకుడెక్కువ.

అరుణకి కళ్లనీళ్ళొచ్చేశాయి. ''నిన్ను వదిలి నేవుండలేన్రా బాబూ!''

''అవును నాఖర్మ కొద్దీ ఆఖరి కొడుకుగా పుట్టాను'' కాళ్ళు నేలకేసి తంతూ కంచం నెట్టేసి వెళ్ళిపోయాడు.

***

ఆ రోజు రాత్రి కూడా ఇలాగే కూర్చుంటే శేఖర్ సముదాయించాడు. ''పిల్లల్ని కని పెంచడం వరకే మనవంతు. వాళ్ళ మీద ఏం ఆశలు పెట్టుకోకూడదు. ఒక వేళ బలవంతం మీద ఉంచినా వాడికి ఇంట్రస్టు ఉండదు. అయినా మనిద్దరం ఒకరికొకరం. ఇప్పుడైనా ఏకాంతాన్ని ఎంజాయ్ చేద్దాం'' నవ్వించడానికి ప్రయత్నించాడు.

రాత్రంతా అరుణ వెక్కుతూనే ఉంది.

''నీకున్న హాబీస్‌ని డెవలప్ చేసుకో. పెయింటింగ్ క్లాస్‌లో చేరు. ఆర్ఫనేజ్‌లో వాలంటీర్ పని చెయ్యి'' శేఖర్ సలహా ఇవ్వబోయాడు.

''అవును నేను ఆర్ఫన్నే అందుకే ఆర్ఫనేజ్'' నిష్ఠూరం.

''కాదు అరుణా మనం చెయ్యగలిగిందేం లేనప్పుడు సర్దుకోవాలి కదా! వాడెలాగా వెళ్తాడు. సంతోషంగా పంపుదాం''.

''సరే మీ ఇష్టం'' అరుణ అటు తిరిగి పోయింది. అంతా శేఖర్ తప్పే అయినట్లు.

మరునాడు పొద్దున్నే శేఖర్ కార్తీక్‌ని పిలిచి చెప్పాడు. ''అంత ఎంథూసియాస్టిక్‌గా ఉన్నావు కదా అలాగే కానీ''.

''థాంక్యూ డాడ్'' అరుణ పిలుస్తున్నా వినిపించుకోకుండా ఎగురుకుంటూ వెళ్ళిపోయాడు. గుడ్ల నీళ్ళు కుక్కుకుంటూ వంటింట్లోకి వెళ్ళి గిన్నెల మీద చూపించింది ప్రతాపం.

''కంట్రోల్ చేసుకో ఇప్పుడు ప్రతీ ఇంట్లోనూ ఇలాగే ఉంది పరిస్థితి. అయినా మనం మన ఊరు వదిలి రాలేదూ. అలాగే మన పిల్లలు దేశం వదిలి వెళ్తారు'' శేఖర్ సర్ది చెప్పి ఆఫీస్‌కి వెళ్ళిపోయాడు.

***

ఆ రోజు ఎలా తెల్లార కూడదనుకుందో ఈ రాత్రి కూడా అలాగే అనుకుంది. కానీ కాలం ఆగుతుందా.

''మమ్మీ!'' కార్తీక్ అప్పుడే లేచి తయారై సూట్కేసులు దొర్లించుకుంటూ వచ్చేశాడు.

''ఇప్పట్నుంచీనా!'' అరుణ కళ్లు నులుముకుంటూ లేచింది.

''ఏడైంది మమ్మీ! ఎయిట్ కల్లా ఎయిర్ పోర్ట్‌లో ఉండాలి''.

గబగబా వెళ్ళి శేఖర్‌ని లేపి మొహం కడుక్కుని కాఫీ కలిపింది. టిఫిన్ చేద్దామనుకుంటుంటే కార్తీక్ అన్నాడు ''ఇప్పుడేం వద్దులే మమ్మీ! ఫ్లైట్‌లో తింటా లే'' చాలా హుషారుగా ఉన్నాడు. అరుణ మూడ్‌ని గమనించే స్థితిలో లేడు.

''పద ఎయిర్ పోర్ట్‌కి వెళ్దాం'' శేఖర్ కారుతీసి అన్నాడు.

''నేన్రాను ఇక్కడ్నుంచే వీడ్కోలు చెప్తా'' అరుణకి ఎయిర్ పోర్ట్‌కి వెళ్ళడం ఇష్టం ఉండదు. అక్కడ బస్టాండ్ కంటే ఎక్కువ రష్ ఉంటుంది. అదీ కాక పిల్లల్ని దింపి ఒంటరిగా ఇంటికి రావాలంటే మనసు కలుక్కుమంటుంది.

''ఓ.కే. మమ్మీ టేక్ కేర్'' సామాన్లు పెట్టేసి ఒక్క గంటలో కార్లో కూర్చున్నాడు కార్తీక్.

***


శ్రీనివాస్, సుజాతలు యూనివర్సిటీ కాంపస్ లో తీసుకున్న, టూ బెడ్రూమ్ ఎపార్ట్‌మెంట్ లోనే కార్తీక్ కూడా ఉంటున్నాడు. కార్తీక్ రాగానే ఇద్దరూ వెళ్ళి రిసీవ్ చేసుకుని శేఖర్ చెల్లెలింటికి తీసుకెళ్ళారు. సినిమాల్లో చూపించే అమెరికన్ డ్రీమ్ హౌస్ లా ఉంటుంది వాళ్ళ ఇల్లు. రెండ్రోజులున్నాక కాంపస్‌లో శ్రీనివాస్ ఇంటికి వచ్చేశారు.

''అత్త ఇంట్లోనే ఉండచ్చుగా! పైగా వదినకి అలవాటే కదా'' ఇరుకు ఎపార్ట్‌మెంట్‌లో తన పెద్ద సూట్కేస్‌ని గదిలో సగం పరచి అడిగాడు కార్తీక్.

''ఇక్కడ చదువుకునే పిల్లలు ఇండిపెండెంట్‌గా ఉంటారు. అయినా పెళ్ళయ్యాక పుట్టింట్లో ఉంటారా ఎవరైనా!'' అంటూ శ్రీనివాస్ హాస్పిటల్‌కి వెళ్ళిపోయాడు.

కార్తీక్ సూట్కేస్‌లో సామాన్లని, క్లాజెట్ లో అడ్డదిడ్డంగా పడేసి సూట్కేస్‌ని లివింగ్ రూంలో పెట్టాడు. వెనకాల బాల్కనీ లో ఉన్న స్టోర్‌రూంలో పెట్టమని తాళాలిచ్చింది సుజాత.

స్టోర్ రూం తలుపు తీసి ఆశ్చర్యంగా చూశాడు కార్తీక్. అంతా నిండి పోయి ఉంది. సుజాత వచ్చి అన్నీ తీయించి చాకచక్యంగా ఈ సూట్‌కేస్‌ని కూడా ఇమిడిపోయేలా సర్దించింది.



**అమ్మచెట్టు**

తిరుగలేని చెట్టుకి
తిరిగి తిరిగొచ్చిన ప్రతిపిట్టా
కథలు చెప్తోంటుంది.
గుమికూడిన ఆకులు
తలలూపుతూ విని ఆ వ్యథలకి
కన్నీళ్లెట్టుకుంటాయి –
ఆశలు రాజేస్తూ సూర్యకిరణం
ఓదార్చేదాక –

– బ్నిం

***

''కార్తీక్! ఈ గ్లాసు ఇక్కడెన్ని రోజులుంటుంది?'' ఎసైన్‌మెంట్‌కి ప్రిపేరవుతున్న కార్తీక్ తలెత్తి చూశాడు. కార్తీక్ వచ్చి నెలయింది.

శ్రీనివాస్ అసహనంగా లివింగ్ రూంలో ఉన్న ఎండిపోయిన కాఫీగ్లాస్‌కేసి చూపించాడు. అది మొన్న రాత్రి కార్తీక్ నిద్ర ఆపుకోడానికని కాఫీ కలుపుకుని తాగింది.

కార్తీక్‌కి ఏం మాట్లాడాలో తెలీలేదు.

''ఒకసారి అతని గదిలోకి వెళ్ళి చూడు. ఇంకా షాకవుతావు'' సుజాత వెనకాలే వచ్చింది.

శ్రీనివాస్ కార్తీక్ గది తలుపు తీశాడు. కార్తీక్



## మోనా వైరాగ్యం

**టీ**వి రాజకీయాలు సినిమాలను మించిపోయాయని మోనావాసు అంటోంది. సమయానికి స్క్రిప్ట్ రాదు. నటులకి నిర్మాతలకి మధ్య పొంతన వుండదు. ఫైనాన్షియర్ల గొడవ - ఇలా చాలా చెబుతోంది. దీనికి కారణం ఏమిటంటే ఆమె నటిస్తున్న 'మిలీ' సీరియల్ ఆగిపోవడమే. 'మిలీ' మొదట మంచి స్క్రిప్ట్‌తో ప్రారంభమైంది. కానీ చివరికి అది సర్కస్‌లా తయారైంది. కానీ మోనాకి మాత్రం చెడ్డపేరు వచ్చేసింది. ఆమె టైమ్‌కి రాదని, క్రమశిక్షణ లేదని పుకార్లు వ్యాపించాయి. బాయ్‌ఫ్రెండ్ జీతూతో తిరగడమే పనిగా పెట్టుకుందని అంటున్నారు. గతంలో ఏక్తాకపూర్‌తో కూడా మోనా గొడవ పడిందని ఉదాహరణలు చెబుతున్నారు.

లివింగ్ రూంలో ఎందుకు చదువుకుంటున్నాడూ గది చూడగానే అర్థం అయింది.

ఒక మూల అరటిపండు, నారింజపండు తొక్కలు, ఒక మూల అరడజను ప్లేట్లు, మూడు రోజుల్నించీ అన్నం తినేసి పడేసినవి ఒక మూల కాఫీగ్లాసులు మంచంమీద అరడజను జతల విప్పిన బట్టలు ఒక షూ తలుపు దగ్గర, ఒక షూ క్లాజట్ దగ్గర. తలుపు తీయగానే గుప్పున కొట్టింది. మాసిపోయిన బట్టలు, ఎండిపోయిన ఎంగిలి పళ్లాలు, కుళ్లిపోయిన తొక్కలు అన్నీ కలగలిపిన కంపు.

శ్రీనివాస్ ముక్కు మూసుకుని అరిచాడు "ఏంటిది?"

కార్తీక్ అన్న వెనకాల నించుని అడిగాడు "ఏమైంది?"

"ఈ గది ఇలాగేనా ఉడేది?"

"అదే నేను అనుకుంటున్నాను. ఇంక కూర్చోడానికి లేక హాల్లో కూర్చుంటున్నాను". కార్తీక్‌కి నిజంగానే తెలీదు. అన్న ఎందుకు కోపంగా ఉన్నాడో.

"లివింగ్ రూం కూడా ఇలా అయి పోయాక ఎక్కడుంటావు?" కార్తీక్ అయోమయంగా చూశాడు. అప్పుడు గుర్తుకు వచ్చింది వచ్చిన కొత్తలో అన్న చెప్పిన పాఠం. "ఇక్కడ ఎవరి పనులు వాళ్ళు చేసుకోవాలి" అంటూ ఏదో చెప్పాడు. అమ్మ ఎప్పుడూ కొట్టే సుత్తి లాగే ఉందే అనుకున్నాడు. హడావుడిలో సరిగ్గా వినిపించుకోలేదు. మొదట్లో కొత్త కదాని సుజాత అన్నీ సర్దింది. మెల్లిగా నేర్చుకుంటాడ్లే అనుకుంటే చెప్పిన పని అస్తవ్యస్తంగా చేసి వెళ్లిపోయేవాడు. విసుగు పుట్టి సుజాత చెప్పడం మానేసింది. రోజు రోజుకీ సుజాత భరించలేని పరిస్థితి వచ్చింది. ఆ రోజు శ్రీనివాస్‌కి ఆఫ్ అవడంతో అన్నీ చూపించింది.

"నాకు ఎసైన్‌మెంట్స్‌తో టైమ్ ఉండటం లేదు" కార్తీక్ నిర్లక్ష్యంగా అన్నాడు.

"మరి ఎవరు చేస్తారు? సుజాత కూడా పొద్దున్న వెళ్ళి సాయంత్రం వస్తుంది కదా! ఎప్పటికప్పుడు అన్నీ క్లీన్ చేసుకుంటే ఇలా పేరుకుంటాయా! మేం చేసుకోవట్లేదా!" శ్రీనివాస్ గట్టిగా చెప్తుంటే కార్తీక్‌కి పౌరుషం వచ్చింది.

"ఇంక ఆపు రేపట్నుంచీ చేస్తాలే".

"రేపు కాదు స్టార్ట్ నౌ".

కార్తీక్ కోపం అదిమి సర్దటం మొదలుపెట్టాడు. ఇంట్లో ఎప్పుడూ ఏ పనీ చేసి ఎరగడు. అన్నలిద్దరూ హాస్టల్స్‌లో ఉండడంతో వాళ్ళ పనులు వాళ్లు చేసుకో గలిగే వారు. ఇంట్లో ఏది ఎక్కడ ఉందో తెలీదు. తన గదిలో ఎంత అడ్డదిడ్డంగా పడేసినా అమ్మ మౌనంగా సర్దేది. ఏదైనా చెప్పబోయినా విసుక్కుని వెళ్ళిపోయేవాడు.

శ్రీనివాస్ ఓరకంట గమనిస్తూనే ఉన్నాడు తమ్ముడి పనితనం. బట్టలు లాండ్రీలో వేయబోతూ నాలుగు సార్లు క్రింద పడేసి తీశాడు. అన్నీ ఒక బాగ్‌లో వేసుకోవాలని కూడా తెలీదు. తెలీకపోవడమే కాకుండా నేర్చుకోవడానికి కూడా ప్రయత్నించడు. చప్పుడు చేసుకుంటూ, ధబ్ ధబ్‌మని నడుస్తూ అంతా విస్ఫోటంగా ఉంది వ్యవహారం. మధ్యమధ్యలో సుజాత కేసి కోపంగా చూస్తుండడంతో చిర్రెత్తుకొచ్చింది. శ్రీనివాస్ ఫోన్ తీశాడు సుందర్‌తో మాట్లాడడానికి.

***

కార్తీక్ యూనివర్సిటీలో తన డార్మ్ లో వాక్యూమింగ్ చేస్తూ ఆలోచిస్తున్నాడు. ఆ రోజు, తన రూం సర్దడంలో సుజాత కిష్టమైన బోన్ చూనా బౌల్ పగలకొట్టాడు. ఓ గాడ్ ఇంక హెల్ బ్రోక్. ఆ వెధవ చైనా చిప్ప పగిలి నందుకు అంత రాద్ధాంతం చెయ్యాలా మరీ బడాయి కాపోతే. సుజాత నానా గోలా చేసింది. అప్పటికే సుందర్‌తో మాట్లాడుతున్న శ్రీనివాస్ వాడ్ని ఒకసారి రమ్మని ఈ ముష్టి ఎరేంజ్‌మెంట్ చేశాడు. అయినా తనేం అన్నాడని అంత కోపం. కమోడ్ కడుగుతూ "ఈ పాకీ పనులు చెయ్యడానికేనా రప్పించారు" అన్నాడు. తప్పా! ఛీ! ఆ సుజాతని వదిన అని పిలవబుద్ధి అవట్లేదు. వదిన అంటే ఎలా ఉండాలి? సినిమాలో చూసి ఐనా నేర్చుకోవచ్చు కదా! అచ్చు అమ్మలాగా, అన్ని పనులూ చేస్తూ కావాల్సినవన్నీ అందిస్తూ ప్రేమగా ఉండద్దూ! పైగా తను కూడా చదువుతోందట. బోడి చదువు. ముందు ఇంట్లో వాళ్ళ పనులు చూసి తర్వాత చదువు కోవచ్చు కదా! యమ్.యస్ అయిపోతోందిట.. థీసిస్‌ట.. తనైతే పెళ్ళి చేసుకునేటప్పుడు అన్ని పనులూ చేసే పిల్లని చేసుకుంటాడు. అయినా ఏమాట కామాటే చెప్పాలి సుజాత చేసినట్లు ఆలూ దమ్ హైద్రాబాద్‌లో హవేలీ రెస్టారెంట్ లో కూడా చెయ్యరు. ఈ డార్మ్ లో వంట కూడా తనేచేసుకోవాలి.

"హే థీక్! వ్వాట్ హాపెన్డ్? హౌబౌట్ క్యామింగ్ లివింగ్రూం?" రూంమేట్ డ్రూ వచ్చాడు. ఈ అమెరికన్ రూమ్మేట్ ఒకడు. వాడి వంతు వచ్చినప్పుడు నీట్‌గా చేస్తాడు కదాని తన మీద చెలాయిస్తాడు పెత్తనం.

ఎంత బాగా క్లీన్ చేసినా గొణుగుతూనే ఉంటాడు. వాడైతే బ్రెడ్ నమిలేసి, బీఫ్ లాగించి బ్రేవ్ మంటాడు. తనకెలా కుదురుతుంది. పప్పు అన్నం, ఓ వేపడం చేసినా గంట పైగా పడ్తోంది. స్టౌ అంతా బర్న్ చేస్తున్నావని గోల. అసలే వంట రాక,

చేసింది తినలేక చస్తూంటే వీడి గోల ఒకటి.

తన గది లో చేసుకుని హాల్లోకి వచ్చి చెయ్యడం మొదలెట్టాడు.

''హే సీ ద కార్నేర్'' ఆండ్రూ గాడి దాష్టీకం.

''బుల్ షిట్'' సణుక్కుంటూ మూల కెళ్ళాడు.

ఇంక డ్రూ లేచాడు. ''డోంట్ యూజ్ ఫోర్ లెటర్స్'' అంటూ ''నేనేం అన లేదురా'' అని సర్ది చెప్పే సరికి తాతలు దిగి వచ్చారు.

కార్తీక్‌కి పిచ్చెక్కినట్టుగా ఉంది. అమ్మ అన్నీ అమర్చి రుచిగా చేసి పెడ్తూంటే అర్థం అవలేదు. చదువుకుని ఫస్ట్ మార్కులు తెచ్చుకోడం ఒక ఎత్తైతే, ఈ పాచిపన్లు చెయ్యడం ఓ ఎత్తుగా ఉంది. ఎం.బి.ఏ అవడానికి ఇంకా ఎంత కాలం పడ్తుందో లెఖ్ఖలు వెయ్యసాగాడు.

***

రాత్రి పన్నెండైంది. కార్తీక్ అప్పుడే క్లాస్ నించి రూంకి వచ్చాడు. చాలా చికాగ్గా ఉంది. తినడానికేం లేదు. ఆకలికి కడుపులో పోట్లు వస్తున్నాయి. కుక్కర్‌లో బియ్యం పెట్టి, సింక్‌లో పడేసిన అట్టులు కట్టిన గిన్నెలు గీకుతూంటే ఆ నిశ్శబ్దంలో చెవులు హోరెత్తేలా ఫోన్ మ్రోగింది. చేతులు కడుక్కుని వెళ్ళే లోపలే, డ్రూ లేస్తాడేమోనని భయపడ్తూ వెళ్ళాడు. వాడు తొందరగా పడుక్కుని పొద్దున్నే నాల్గింటి కల్లా వెళ్ళిపోతాడు. లక్కీగా వాడి రూం తలుపు వేసుంది.

''కార్తీక్, ఎలా ఉన్నావు?'' సుందర్, వీడికి ఇప్పుడు దొరికింది టైం.

''బాగున్నా. ఏంటి సంగతి?''

''నాకు జాబ్ ఆఫ్ అయిందిరా మళ్ళీ వచ్చేవరకూ నేనేం పంపలేను. అన్న పూర్తిగా పంపుతాడేమో కనుక్కో''. ఇంకేవో పిచ్చి సంగతులు మాట్లాడి ఫోన్ పెట్టేశాడు. కార్తీక్‌కి ఆకలి చచ్చిపోయింది. శ్రీనుగాడ్ని అడిగే కంటే పస్తులుండడం నయం. డాడీని అడుగుదామా అనుకుంటే ఇప్పటికే ఫీజులకి చాలా పంపుతున్నారు. వీళ్ళిద్దర్నీ చూసుకుని కదా తనొచ్చింది. ఇప్పుడు హ్యాండిస్తే ఏం చెయ్యాలి? ఎమ్.బి.ఎలో టియ్యేలు గియ్యేలు ఉండవు. ఇంకా ఒక సెమ్ ఉంది. కౌచ్ లో తల పట్టుకుని కూర్చుని, అలాగే నిద్దరపోయాడు.

***

ప్రొద్దున్నే మార్నింగ్ వాక్ నించి వచ్చి లాన్లో కూర్చుని పేపర్ చదువుతున్నాడు శేఖర్. శాంతినగర్‌లో వాళ్ళుండే ఇంటిని రీమోడల్ చేసి, గార్డెన్ అంతా హార్టికల్చర్ డిపార్ట్‌మెంట్ వాళ్ళ సహాయంతో కనుల విందుగా తీర్చిదిద్దింది అరుణ. కార్తీక్ వెళ్ళిన మూడేళ్ళలో శేఖర్ ప్రాక్టీస్ చాలా పెరగడమే కాకుండా, అతను ఒక ఫ్రెండ్‌తో కలిసి మొదలు పెట్టిన ఫైనాన్షియల్ కన్సల్టెన్సీ బాగా లాభాలు సంపాదించింది. అరుణ తనకి ఇదివరకు ఉన్న ఎంబ్రాయిడరీ మీద ఉన్న అభిరుచితో అమీర్‌పేటలో ఒక బొటిక్ తెరిచింది. అరుణ చేసే డిజైన్‌లు బాగా పాప్యులర్ అయ్యాయి. ముఖ్యంగా సాఫ్ట్ వేర్ ఇంజనీర్లకి డిగ్నిఫైడ్‌గా కంఫర్టబుల్‌గా ఉండే డ్రస్‌లు ప్రాచుర్యం పొందాయి. ఆ కలర్ కాంబినేషన్స్ ఇంకెక్కడా దొరక్కపోవడంతో, ప్రతీ డ్రస్సు ప్రత్యేకంగా ఉండడతో అరుణ బొటిక్ ఎప్పుడూ కిటకిటలాడుతూ ఉంటుంది. అందులో ఖరీదు కూడా ఎక్కువ పెట్టడంతో ''అరుణ బొటిక్''లో డ్రస్ కొంటే ఒక ప్రిస్టేజ్ అయిపోయింది.

అరుణ రెండు కప్పులలో కాఫీ తెచ్చి శేఖర్ కొకటిచ్చి, తనొకటి తీసుకుని ప్రక్కన కుర్చీలో కూర్చుంది.

ఇంతలో గేటు ముందు కారు ఆగిన శబ్దం విన్పించింది. పొద్దు పొద్దున్నే ఎవరొస్తారా అనుకుంటూ లేద్దామా అనుకునేలోగా, ప్రొద్దున్న ఎండలో పొడుగ్గా ఒక ఆకారం నీడ వాళ్ళ కుర్చీల ముందు పడింది. వెనక్కి తిరిగి చూసేలోగా, కార్తీక్ వచ్చి కాళ్ళకి దణ్ణం పెట్టి ఎదురుకుండా నించున్నాడు. సంభ్రమంగా చూస్తోంది అరుణ. కొంచెం ఎత్తయి, కొద్దిగా లావయ్యాడు.

వస్తున్నట్లు చెప్పలేదే అనుకుంటూ శేఖర్ లేచి ''వెల్కమ్ సన్'' అంటూ లోపలికి తీసికెళ్ళాడు. అరుణ వెనకాలే వెళ్ళింది.

***

''డాడ్ మీ ఆఫీస్‌లో నాకు జాబ్ ఇస్తారా?'' కార్తీక్ మాటలకి ఆశ్చర్యానందాలతో నోట్లో మాట రాలేదు శేఖర్‌కి.

''అదేంటి నాన్నా నువ్వు పార్ట్‌నర్ అవచ్చుకదా!''

''లేదు డాడ్ నన్ను ప్రూవ్ చేసుకోనివ్వండి. తర్వాత పార్టనర్ షిప్'' అన్నాడు కార్తీక్. తరువాత మెల్లిగా తన అమెరికా అనుభవాలన్నీ చెప్పాడు.

''ఒకవిధంగా మంచే జరిగిందమ్మా'' అమ్మ ప్రక్కన క్రింద కూర్చుని ఆవిడ మోకాలి మీద తల ఆన్చి అన్నాడొక రోజు. కార్తీక్ తల నిమురుతూ వినసాగింది అరుణ.

''ఆ వేళ రాత్రి సుందర్ ఫోన్‌లో మాట్లాడాక అంతా శూన్యంగా అన్పించింది. వచ్చేద్దామంటే పౌరుషం అడ్డం వచ్చింది. మీ ఇష్టానికి వ్యతిరేకంగా వెళ్ళాను కదా. సగంలో వచ్చేయడం ఏమిటి? మిమ్మల్ని డబ్బు పంపమనడానికి మనసొప్పలేదు. అప్పటికే ఫీజులకి చాలా అవుతోంది కదా! ఎలాగైనా నాసత్తా చూపించాలనుకున్నాను. కాంపస్‌లో నేను చెయ్యని పని లేదు. పిజ్జాలు సెర్వ్ చెయ్యడం దగ్గర్నుంచి, లైబ్రరీలో పుస్తకాలు మోసి షెల్ఫుల్లో సర్దడం ఒకటేమిటి ఏపని దొరుకుతే ఆ పని. అందుకే చదువుకోవడానికి టైమ్ లేక ఇంకో ఆర్నెల్లు ఎక్కువ పట్టింది ప్రాజెక్ట్ వర్క్ కంప్లీట్ చెయ్యడానికి.

పని చెయ్యడం ఎంత అలవాటైందంటే ఇప్పుడు ఊరికే కూర్చోవాలంటే విసుగ్గా ఉంటోంది. అంత పని ఇండియాలో చేస్తే బిలియనీర్ అవచ్చనిపించింది. అంతేకాక మన కంట్రీలో వర్క్ చేస్తే ఎంతోమందికి జాబ్స్ ప్రొవైడ్ చెయ్యచ్చు కదా అనుకున్నాను''.

''మంచి పని చేశావు నాన్నా! నీ కెక్కడ సంతోషంగా ఉంటుందనిపిస్తే అక్కడ ఉండు''. అరుణకి కార్తీక్ వచ్చేసినందుకు చాలా సంతోషంగా ఉన్నా మరీ పొంగిపోలేదు. కార్తీక్ వెళ్ళాక ఒక రకమైన వైరాగ్యం పెంచుకుంది. తనకంటూ ఒకప్రపంచం ఏర్పరచుకుంది.

మర్నాడు ఫోర్డ్ ఐకాన్ కారులో వెనకాల కూర్చుని ఆఫీస్‌కి వెళ్తూ, ఎకనామిక్ టైమ్స్ చదువుతూ అనుకున్నాడు కార్తీక్. ''మంచి నిర్ణయం తీసుకున్నా. దీసీజ్ మై ప్లేస్''.

